మంత్రిని కలిసిన బడంగ్‌పేట మేయర్

ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేస్తున్న మేయర్ పారిజాతనర్సింహారెడ్డి

బడంగ్‌పేట, జూన్ 23 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి ఆదివారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి పలు సమస్యలను విన్నవించారు. హెచ్‌ఎండీఏ నుంచి నిధుల మంజూరుకు సహకరించాలని, కాలనీల్లో తాగునీటి సమస్యలను తీర్చాలని కోరారు. అందుకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు మేయర్ పేర్కొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

బీఆర్ఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం కొత్తపేటలో నిర్వహించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొని రాహుల్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. – ఎల్బీనగర్, జూన్ 23

కార్పొరేటర్ సమావేశం

కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ శృంగేరీ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో ఆదివారం కార్పొరేటర్ పవన్‌కుమార్ సమావేశమయ్యారు. కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుబ్బారావు,అశోక్, రవికుమార్, ప్రహ్లాద్ పాల్గొన్నారు. – ఎల్బీనగర్

దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తా..

● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, జూన్ 23 : నియోజకవర్గంలో నెలకొన్న అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు, పరస్వతినగర్, కాస్మోపాలిటీన్ కాలనీల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి పర్యటించారు. మన్సూరాబాద్ పెద్ద చెరువులోకి డ్రైనేజీ నీరు చేరుతున్నదని, మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఇదే విధంగా సరస్వతినగర్‌లో డ్రైనేజీ విస్తరణ పనులు, కమ్యూనిటీ హాల్ పైన అంతస్తు నిర్మాణం, కాస్మోపాలిటీన్ కాలనీలో డ్రైనేజీ విస్తరణ పనులు, పార్కు గోడ ఎత్తు పెంచాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన్సూరాబాద్ పెద్ద చెరువు మురుగు నీటితో కలుషితం కాకుండా చూడటంతో పాటు చెరువును సుందరీకరించి పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలో కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, తదితర సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు జగదీశ్‌యాదవ్, విజయబాస్కర్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, కాలని వాసులు వేమన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రుద్ర నర్సింహ, శ్రీనివాసరావు, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

● వనస్థలిపురంలో వాగును తలపించిన వర్షపునీరు

వనస్థలిపురం పరిసరాల్లో రోడ్లపై జలప్రవాహం వాగును తలపించింది.. ద్విచక్ర వాహనదారులు వర్షపునీటిలో తమ వాహనాలను తోసుకుంటూ వెళ్లారు.

జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, దేవేందర్, దినేశ్ తదితరులు

కందుకూరులో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మల్లారెడ్డి, తదితరులు

ఎల్బీనగర్ : కమలానగర్ చౌరస్తాలో ముఖర్జీకి నివాళులర్పిస్తున్న నాయకులు

మలక్‌పేట, జూన్ 23 : దివంగత కేంద్ర మాజీ మంత్రి, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి(బలిదాన్ దివస్) వేడుకలను ఆదివారం మూసారాంబాగ్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణ తులసీనగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో బీజేపీ గ్రేటర్ నాయకులు బొక్క మధుసూదన్‌రెడ్డి, దేవేందర్ పాల్గొని శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేందర్, గణేశ్, ఉదయ్, ప్రభు, మురళీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు : దేశం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ప్రాణత్యాగం చేశారని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ కన్వీనర్ సాధ మల్లారెడ్డి కొనియాడారు. బలిదాన్ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద వారు నివాళులర్పించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకులు మాధవరెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, నర్సింహారెడ్డి,రాజేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, భూమిరెడ్డి, వెంకటేశ్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలానగర్ చౌరస్తాలో..

ఎల్బీనగర్ : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఆదివారం కమలానగర్ చౌరస్తాలో బీజేపీ గడ్డిఅన్నారం అధ్యక్షుడు దాసరి జయప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్యామ్‌ప్రసాద్ త్యాగనిరతిని కొనియాడారు. కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి తదితరులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కుండపోత వాన.. రోడ్లు జలమయం

మలక్‌పేట రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీటిలో వెళ్తున్న వాహనాలు

చాదర్‌ఘాట్, జూన్ 23: నగరంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. మలక్‌పేట, చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాలన్నీ నీటిలో మునిగిపోయాయి. ప్రధాన రహదారులపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు మోకాలు లోతున నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద నీరు వెళ్లేలా ట్రాఫిక్ పోలీసులు నాలా పైకప్పులపై మట్టిని తొలగించారు. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు శ్రమించారు.

చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద వర్షం కారణంగా నిలిచిపోయిన వాహనాలు

టెన్త్, ఇంటర్ విద్యార్థులకు నగదు బహుమతులు

విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న సియాసత్ ఎడిటర్ ఆమీర్ అలీఖాన్, అజ్మతుల్లా హుస్సేనీ

చాదర్‌ఘాట్, జూన్ 23: విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువాలని సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ ఆమీర్ అలీఖాన్ అన్నారు. ఆదివారం చంచల్‌గూడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఇదారతుల్–ఇల్మ్ మహధవియా లైబ్రరీ ఆధ్వర్యంలో మహ్మద్ అబ్దుల్ జబ్బార్‌ఖాన్ టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 25 వేల నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమీర్ అలీఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు అకడమిక్ చదువుల పైనే దృష్టిసారించకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, లైబ్రరీ సెక్రటరీ సాధిక్ మహ్మద్ ఖాన్, సికందరుల్లాఖాన్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా బ్రహ్మోత్సవాలు

కోదండరామ్‌నగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

ఎల్బీనగర్, జూన్ 23 : గడ్డిఅన్నారం డివిజన్ కోదండరామ్‌నగర్‌లోని శ్రీ అలమేల్‌మంగా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రత్యేక పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ బిచినేపల్లి లక్ష్మీనర్సింహారావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, నర్సింహ, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, నారాయణమూర్తి, లక్ష్మణ్‌రావు, పాల్తి శ్రీనివాస్, ఎస్టీచారి తదితరులు పాల్గొన్నారు. పలువురు నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

28న ఇండోర్ స్టేడియంలో సహజ యోగా, ధ్యానం

సహజ యోగ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గౌరీకృష్ణ. తదితరులు

ఆర్కేపురం, జూన్ 23 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సహజ యోగా రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీకృష్ణ అన్నారు. ఈనెల 28న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న సహజ యోగా, ధ్యానం పోస్టర్‌ను ఆదివారం ఇండోర్ స్టేడియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరీకృష్ణ మాట్లాడుతూ మాతాజీ నిర్మలాదేవి స్థాపించిన సహజ యోగ నేడు సుమారు 170 దేశాల్లో వ్యాప్తి చెందిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది సహజ యోగా సాధన చేస్తూ శారీరక, మానసిక భావోద్వేగ సమస్యలను పరిష్కరించుకుంటూ ఆధ్యాత్మి సంతృప్తిని పొందుతున్నారని తెలిపారు. జూన్ 26 నుంచి 30 వరకు సుమారు 500 మంది ప్రతినిధులు దేశంలో పర్యటిస్తారని పేర్కొన్నారు. ప్రజలంతా సహజ యోగలో పాల్గొన్నాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మాజీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి, రామ్మోహన్‌రావు, సుబ్బిరెడ్డి, కమిటీ సభ్యులు సుప్రజ, సునీల్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దుర్గాదేవి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

మన్సూరాబాద్, జూన్ 23: నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి ఆలయ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో ఆదివారం చివరి రోజు శ్రీదుర్గాదేవి అమ్మవారికి ఫలరస అభిషేకాలు, చతుషష్టి ఉపచార పూజ, హవనము, పూర్ణాహుతి, హారతి, ప్రసాద వినియోగం, ఆశీర్వచనము, సామూహిక కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. కుంకుమార్చన పూజలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం అమ్మవారి శేషవస్త్రాల వేలం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్ యాదవ్,అర్చకులు బాలమురళీశర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు యాదగిరి, హన్మంతరావు, రవి, రమేశ్, అశోక్, మురళి, క్రిష్ణమూర్తి, రమణమూర్తి, కేశవులు పాల్గొన్నారు.

స్నేహపురికాలనీ అభివృద్ధి, సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సురేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కాలనీ అధ్యక్షుడు అనంతుల సురేందర్‌రెడ్డి

ఎల్బీనగర్, జూన్ 23 : స్నేహపురి కాలనీ అభివృద్ధి, సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా అనంతుల సురేందర్‌రెడ్డి మరోసారి నియమితులయ్యారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా అనంతుల సురేందర్ రెడ్డిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎస్. దశరథ్‌రెడ్డి, రామకృష్ణారావు, కేపీఆర్ఎస్ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా జె. లక్ష్మీకాంతరావు, సంయుక్త కార్యదర్శులుగా కళ్యాణి, వేణుమాధవ్, ఆర్, యాదగిరిరావు, ఎస్. రాజేశ్వరి, కోశాధికారిగా డీవీ రామారావు, కార్యవర్గసభ్యులుగా మురళీమోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణమూర్తి, ఎవీఆర్ ప్రసాద్, పాపిరెడ్డి, శ్యామ్‌సుందర్‌బాబు, బాలబ్రహ్మచారి, ఎస్. సరితారెడ్డి, వై. నరేందర్‌రెడ్డి, అనంతుల లక్ష్మారెడ్డి, బి.శ్యామ్‌సుందర్‌మూర్తి, వీరానంది, జనార్దన్‌రెడ్డి, డీవీపీ రవికుమార్ తదితరులు ఎన్నికయ్యారు.

షాదీముబారక్ చెక్కులు పంపిణీ

మెహిదీపట్నం,జూన్ 23: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గంలో మంజూరైన 260 షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను దారుస్సలాంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, ఆరిఫ్ రిజ్వాన్, ఎండీ మూసా, సర్పరాజ్ సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలు ఆగమాగం!

● అల్మాస్‌గూడ పాఠశాల పాత గోడలకు పైపూతలు
● పెచ్చులు ఊడుతున్నా వాటిపై కలర్ వేస్తున్న వైనం
● కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం.. పట్టించుకోని అధికారులు

అల్మాస్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పెచ్చులు ఊడి పోతున్నా రంగు వేసిన దృశ్యం

బడంగ్‌పేట, జూన్ 23 : అమ్మ ఆదర్శ పాఠశాలలు ఆగమాగంగా తయారయ్యాయి. పాఠశాలల్లో మైనర్ మరమ్మతులను తూతూ మంత్రంగా చేస్తున్నారు. నాణ్యత లేకుండా పనులు చేపడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అయితే ఎక్కడా కూడా మరమ్మతులను సక్రమంగా చేయడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు కేటాయించడంతో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అల్మాస్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆదివారం కాంట్రాక్టర్ కలర్ వేయించారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కొంతమేరకు మరమ్మతులు చేపట్టారు. అయితే సదరు కాంట్రాక్టర్ మాత్రం పాత గోడలకు పైపూత పూస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఓ పక్క స్కూల్ భవనానికి కలర్ వేస్తుంటే మరో పక్క పెచ్చులు ఊడిపోతున్నా యి. అయినా పెచ్చుల పైనుంచి కలర్ వేస్తుండటంపై స్థానికులు మండిపడుతున్నారు. కిటికీలు ఊడిపోతున్నా, వాటి పైనుంచి కలర్ వేస్తున్నారు. కాంట్రాక్టర్ హడావిడిగా కలర్ వేయించినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పాఠశాలలో పనులు చేస్తున్నప్పుడు ప్రధానోపాధ్యాయులు దగ్గరుండి చూసుకోవాలన్న ఆలోచనను మర్చిపోయారు. దాంతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు ఆగం చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు దృష్టిసారించి పనులను నాణ్యతతో చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పద్మశాలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా..

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

పద్మశాలి సంఘం కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూన్ 23 : అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శివంరోడ్డులోని న్యూ ఆజాం కాంప్లెక్స్‌లో సంఘం అధ్యక్షు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్‌కుమార్, కోశాధికారి బి.అశోక్‌ల ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసి న నియోజకవర్గం పద్మశాలి సంఘం కార్యాలయాన్ని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు, గౌరవాధ్యక్షుడు ఎనుగంటి నరేందర్‌లతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. నియోజకవర్గంలో పద్మశాలి సంఘం పటిష్టంగా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘానికి సొంత స్థలం సంపాదించుకుంటే దాని భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందజేస్తానని పేరొన్నారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం నాయకులు, పద్మ

'మహా శూన్యం' గ్రంథావిష్కరణ

రవీంద్రభారతి, జూన్ 23 : తెలంగాణ భా షాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాంస్కృతి బంధు సారిపల్లి కొండల్‌రావు అధ్వర్యంలో యువకళావాహిని నిర్వహణలో రచయిత డా.దీర్ఘాసి విజయభాస్కర్ రచించిన 'మహా శూన్యం'గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమాన్ని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణాచారి జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సభకు సారిపల్లి కొండలరావు అధ్యక్షత వహించిగా ఓలేటి పార్వతీశం, పి. రజినికుమారి, రాచకొండ అరుణ రవికుమార్, కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో సత్కరించుకున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆర్కేపురం, జూన్ 23 : పూర్వ విద్యార్థులంతా 32 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. సరూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1992 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఎన్టీఆర్ నగర్ ఖిల్లా మైసమ్మ దేవాలయ ఆవరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తాము పాఠశాలలో చదువుకున్న రోజులను, ఆడిన ఆటలను గుర్తుచేసుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకుని అప్యాయంగా మాట్లాడుకున్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో సుదర్శన్‌యాదవ్, ఎస్‌కే మహ్మద్, లింగం, శివకుమార్, రాజు, శ్యామ్ సుందర్, సురేందర్, ప్రేమ్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

కందుకూరులో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు, జూన్ 23 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తానని ప్రకటించడంతో ఆదివారం ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై సీఎం చిత్రపటాన్ని ఏర్పాటు చేసి టపాసులు పేల్చి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ జంగారెడ్డి, వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల పక్షపాతి రేవంత్‌రెడ్డి అని పేర్కొన్నారు. రాణాప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు క్రిష్ణ నాయక్, ఏ. సత్యనారాయణ, అప్జల్‌బేగ్, శ్రీధర్ ముదిరాజ్, పాండు, వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు సీఐగా సీతారామ్

మగ్బూల్ జానీ నుంచి సీఐగా బాధ్యతలు తీసుకుంటున్న సీతారామ్

కందుకూరు, జూన్ 23 : కందుకూరు పోలీస్‌స్టేషన్ సీఐగా సీతారామ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మగ్బూల్ జానీని సైబరాబాద్ సీపీ జోషి సైబర్‌క్రైమ్‌కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా పని చేస్తున్న సీతారామ్‌ను కందుకూరు పోలీస్‌స్టేషన్‌కు సీఐగా బదిలీచేశారు. మగ్బూల్ జానీ నుంచి సీతారామ్ బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూస్తానన్నారు.